నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES




అచ్చంపేటలో యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# కొల్లాపూర్‌కు కొత్తశోభ

- సందర్శకులను కట్టిపడేస్తున్న పార్కులు
- సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్ జిగే
- ఎమ్మెల్యే బీరం చొరవతో అభివృద్ధిలో పరుగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు




కొల్లాపూర్ చుక్కాయపల్లికాలనీలో ఏర్పాటు చేసిన పార్కు

కొల్లాపూర్ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా వెనుకబడింది. పేరుకే నియోజకవర్గ కేంద్రం అయినా అక్కడ ఎలాంటి వసతులు లేవు. తెలంగాణ ఏర్పడిన అనంతరం అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి అయినా పెద్దగా ప్రయోజనం చేకూరలేదు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతోపాటు సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టింది. ముఖ్యంగా రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతోపాటు పార్కులను ఏర్పాటు చేయడంతో పట్టణం సొబగులు అద్దుకున్నది. పార్కుల్లోని పచ్చదనంతో ఆహ్లాదాన్నిఅందిస్తూ సందర్శకులను కట్టిపడేస్తున్నాయి.

- కొల్లాపూర్, అక్టోబర్ 30

## అభివృద్ధి, సంక్షేమాలే.. మరోసారి గెలిపిస్తాయి

8

- ప్రగతి చూసి ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను చూపించి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నదని ఎద్దేవా చేశారు. వారెంటీ లేని పార్టీలు ఎన్ని గ్యారెంటీలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చెబుతున్న పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని, వారి మాటలు నమ్మి ఓటేస్తే మనం గోసపడడం ఖాయమన్నారు. అభివృద్ధి చేసే వారికి అండగా నిలిచి ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

- లింగాల, అక్టోబర్ 30

వివరాలు 4లో..

- వరుసగా కారెక్కుతున్న నేతలు
- మొన్న రావుల.. నిన్న నాగం.. చంద్రశేఖర్, ఎర్రశేఖర్
- చల్లారని అసమ్మతి సెగలు
- మహబూబ్‌నగర్‌లో డీసీసీ కార్యాలయంపై దాడి
- ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్
- బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ గూటికి చేరేందుకు వివిధ పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. దీంతో కాంగ్రెస్‌లో హస్త రేఖలు చెదురుతుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది.. టీడీపీ దుకాణం పూర్తిగా మూతబడింది.. వరుసగా కారెక్కుతున్న నేతలతో గులాబీ పార్టీ గుబాళిస్తుండగా.. ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయి. మొన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి.. నిన్న నాగం జనార్దన్‌రెడ్డి, పీ.చంద్రశేఖర్, ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపులో పార్టీని నమ్ముకొని ఉన్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించడంతో అసమ్మతి భగ్గుమన్నది. దీంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ పలువురు బయటకు వచ్చారు. మరికొందరు వారి వారి అనుచరవర్గాలతో సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం పాలమూరు డీసీసీ కార్యాలయంపై దాడి జరిగింది. దేవరకద్ర సీటు ప్రదీప్‌గౌడ్‌కు కేటాయించకపోవడంతో అతడి అనుచరుల్లో ఆక్రోశం కట్టలు తెంచుకున్నది. ఇలా ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్ పెరగగా.. బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణాలు మారుతున్నాయి.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# కారు.. జోరు

## గులాబీ గూటికి ప్రతిపక్ష నేతల క్యూ



- చెదురుతున్న 'హస్త'రేఖలు
- కమలంలో మొదలైన కల్లోలం
- మూతబడిన టీడీపీ దుకాణం



కోడేరులో నిర్వహించిన ఆత్మీయసమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం

## ప్రజల ఎజెండానే బీఆర్ఎస్ ఎజెండా

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- మూడు గంటల కరెంట్ కావాలా.. 24 గంటలు కావాలా..?
- కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను నమ్మొద్దు
- కోడేరులో ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే బీరం

8



## మరోమారు ఆశీర్వదించండి

- అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా..
- కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ఆమనగల్లు, తలకొండపల్లిలో ఇంటింటి ప్రచారం

8